


శ్రీ జానకిరామ్
పట్నాయక్

"పద్మ వివాహం నిశ్చయమైంది. వెంటనేరావలెను.
వెంకట్రామయ్య"

టెలిగ్రాం చదువుకున్నాడు శేఖరం! నిట్టూర్చి మెల్లగా కుర్చీకి చేరబడిపోయాడు!

పది నిముషా లయ్యాక ఆలోచన నుంచి తేరుకుని శలవుకు దరఖాస్తు పెట్టాడు. వారం రోజులు శలవు శాంక్షనైంది.

ఆఫీసునుంచి ఇంటికి చేరుకుని పెట్టె, బెడ్డింగూ సర్దుకుంటూండగా అరుణ పలకరించింది—

"ప్రయాణంలా వుందే?"

"అవును! పద్మ పెళ్ళి స్థిరపడ్డదట! రావలసిందని నాన్న టెలిగ్రాం యిచ్చారు!" శేఖరం జవాబిచ్చాడు.

"సంబంధం ఎక్కడిది?"

"ఏమో? అక్కడకు వెళ్ళనేగాని వివరాలు తెలివు"

"శల వెన్నాళ్ళు?"

"వారం!"

"సరిపోతుందా?"

"చెప్పలేను. అవసరం కలిగితే పొడిగిస్తాను"

బయట సైకిలు 'బెల్' వినిపించింది.

"అన్నయ్య వచ్చినట్టుంది" అని అరుణ బయటకు తొంగి చూచింది!"

రమణారావు సైకిల్ని గోడ కానించి "శేఖరం వచ్చాడా?" అని చెల్లెల్ని ప్రశ్నించాడు.

"రావటం — చెల్లెలి పెళ్ళికి తయారవటం —" జవాబిచ్చింది అరుణ చిరునవ్వుతో!

"ఏమిటీ—?" అంటూ రమణారావు శేఖరం గదిలోకి చొరబడ్డాడు.

* * *

మెయిలు పొగలు చిమ్ముకుంటూ విసురుగా ముందుకు సాగిపోతున్నది. శేఖరం ఆలోచనలు ఆ మెయిలు వేగానికి కొన్ని వందల రెట్లు ఎక్కువగా పరుగెడుతున్నాయి—

—పద్మ వివాహం! ఎవరితో?... అప్పటి కప్పుడే ఎన్నో సంబంధాలు వచ్చాయి!... తిరిగి పోయాయి!... ఏ ఒకటీ స్థిరపడ లేదు!... ఎలా స్థిర పడుతుంది?... కట్నాల సమస్య కార్చిచ్చులా చుట్టు ముట్టుకొస్తుంటే కాలు నిలవటం ఎలా? తమది కలిగిన కుటుంబం కాదు... పల్లెటూరి వాసంతో పట్నం చదువులకు పెద్దలార్జించిన ఆస్తిపాస్తులు హారించుక పోయాయి. ... ఏ మాత్రమో మిగిలిందీ అంటే — దిన భత్యానికే చాలటం లేదు.!... తన సంపాదనా అంటే... గుమాస్తా జీతం... అదీ కొత్త!... వచ్చిన మూటపదిలోనూ అతి కష్టం మీద మిగిల్చి యాభై యింటికి పంపిస్తున్నాడు....దాంతో తండ్రీ, చెల్లెలూ కాలాన్ని నెట్టుకొస్తున్నారు.... యిలాంటి ఒడుదుడుకుల బతుకుల్లో — వేలకు వేలు కట్నాలు ఎక్కణ్ణుంచి తేవటం?... పోనీ మరో రెండు మూడేళ్ళు ఆగ్గి పెడదామా అంటే... ఉహూ!... ఊళ్ళోని పెద్దలంతా అప్పుడే తూర్పారబడుతున్నారు 'పిల్ల కిరవై ఏళ్ళు వచ్చినా పెళ్ళి చేయలేదూ' అని!... బంధువులూ, దాయాదులూ... ఒకటే ఆడిపోత గుండెలు తూట్లు పడేట్టు!......

...ఇంతకూ పద్మ వివాహం నిశ్చయమైంది!.... నిజమే అయుండవచ్చు!... ఏదో సంబంధం వచ్చుంటుంది! సరిపడి ఉంటుంది...అయితే కట్నం?...కట్నం లేని సంబంధం...అదెలా సవుతుంది?...ఈ రోజుల్లో కట్నం లేని సంబంధం వస్తుందా? ...ఏమో?...వస్తే దాకూడదా? ...పద్మ చక్కదనం, చదువు, శీలం, సాంప్రదాయం విని ఎవరో సమ్మతించి వుంటారు! ... మంచి విశాల హృదయం కలవారులా వున్నారు!...కాదు కాదు!...కట్నాల మోజు బలిసిపోయిన యీ రోజుల్లో, మగపిల్లలున్న వాళ్ళకు...విశాల హృదయాలా?...అన లలాంటి వాళ్ళకు హృదయాలనేవి వుంటాయా అని?...

...అయితే సంబంధం ఎలా స్థిరపడిందని? ...వా కన్నా తక్కువ స్థితిపరులై వుంటారా? ...అంటే భూమీ పుట్రా, ఆస్తీ పాస్తీ, ఉద్యోగం సద్యోగం...ఏవీ లేనివాళ్ళా? అబ్బే! ...అలాంటి వాళ్ళు కూడ... వెయ్యి రూపాయలైనా కనీసం అడుగుతారే!...బహుశా దారంటపోయిన దానయ్యో...కాటికి కాళ్ళు చాచుకున్న ముసలాడో...అయి వుంటాడు! ...వాళ్ళకే యీ కట్నాల బేరా ఉండవ్...

...ఆ! ...అవును! ...పద్మ వివాహం—ఇలాంటి దానయ్యతోనో ...ముసలాడితోనో ...స్థిరపడి వుంటుంది!...

...ఇదే నిజమైతే ...ఛీ ఛీ! ... ...ఇంతకన్నా కసాయితనం ఏ ముంది?...లేదా అంటే అజన్మాంతం ...అలా పెళ్ళీ పెటాకులూ లేకుండా ... ఉండి పోతుంది!...

...ఆఁ?...పెళ్ళి లేకుండా ...అజన్మాంతం ఉండి పోతుందా? అదెలా గవుతుంది ?...చూస్తూ చూస్తూ ...నాన్న వూరుకోగలుగుతారా?...సమాజం రంపోతే


## BOOKS FOR YOUR HOME

*The Art of Conversation & Self-Expression* by B. Norris. Rs. 3-6.

*Everyday Cookery for India* (875 Tried & Tested Recipes for Delicious Dishes & Drinks), by Betty Pastakia Rs. 5-10.

*Ballroom Dancing Self-Taught*, (with Easy Diagrams for Home Practice), by Lionel (68 Plates of Photos and Diagrams). Rs. 4-4.

*Everybody's Dog Book* (Training and Care of Dogs in India), by A. St. J. Macdonald, Illus. Rs. 3-7.

*Good English* (A Quickway Guide to Correct and Idiomatic English) by B. Norris and R. J. Mehta. Rs. 2-4.

*Correct Etiquette for All Occasions*, by M. Wilkinson. Rs. 2-8.

*Teach Yourself Judo and Judo-Do*, (Japanese Method of Self-Defence). With 203 Action Photos. Rs. 3-12.

*Five Minute Biographies* by Dale Carnegie Re. 1-14.

**TARAPOREVALA'S**

*"Treasure House of Books"*.

210, HORNBY RD, BOMBAY-1



అరుణ ఉత్తరాన్ని తీసి చదువుకుంది

రాయదూ? తోటివారు దుయ్యబట్టరూ?........ తెగని ఆలోచనల్లో శేఖరం ఒక నిర్ణయానికి రాలేక పోయాడు!

## 2

“నాన్న ఎప్పుడొస్తారు పద్మా?” శేఖరం అడిగాడు.

“రేపు సాయంత్రానికి వచ్చేస్తామన్నారన్నయ్యా!” అన్నది పద్మ.

“సంబంధం ఎక్కడిది?”

“వాళ్లేమో పార్వతీపురంలో ఉంటున్నారు — కాని వాస్తవ్యులం విశాఖపట్టణమట!”

“కట్నాలూ, లాంఛనాలూ ఎంతవరకొచ్చాయి?”

“కట్నం అయిదు వేలు! ...ఇక లాంఛనాలూ అంటే ...నూరు తులాల వెండి కంచం, ఏభై తులాల మరచెంబు, ముప్పయి తులాలవి రెండు గ్లాసులు, పట్టు పంచెల చాపు, ఫిలిప్స్ రేడియో, బంగారం గొలుసుతో వెస్టెండ్ రిస్టువాచి, రెండుంగరాలూ—”

మధ్యలోనే శేఖరం ముఖం చిట్లించుకుంటూ “చాల్చాలు! మరి యేకరువు పెట్టకు! నాన్నకు మతి పోయిందా ఏమిటి?” అన్నాడు.

“మతి పోవడమేం ఎందుకూ?” అన్నది పద్మ సంశయంతో.

“లేక మరేమిటి?... ఇంత డబ్బు—”

మాట పూర్తికానివ్వకుండా పద్మ నవ్వుతూ అన్నది

“వాళ్లన్న మాటలే ...నాన్న నోరు విప్పనే విప్పలేదు!

“అయితే నాన్న వీటన్నింటికీ ఒప్పుకున్నాడా?” దిగులుతో శేఖరం అడిగాడు.

“ఒప్పుకోనక యేం? ...సంతోషంతో ఒప్పుకున్నారు!...నువ్వు కాస్త “ఊఁ” అందామూహూర్తం పెట్టించి వేస్తారు”

“పద్మా!...నాన్నతో సహుంగా నువ్వూ పిచ్చెత్తిపోయినట్టున్నావ్! కట్నాలూ, లాంఛనాలే ఏ తొమ్మిది వేలైతే యింకా మిగతావి?”

“నువ్వన్నదేమిటో బోధపడే లేదన్నయ్యా?” అన్నది పద్మ ఆశ్చర్యంతో.

“బోధపడ్డానికేముంది ఇందులో?...మన యావదాస్తీ చూస్తే...పట్టుమని—”

మధ్యలోనే పద్మ అందుకుంది—

“ఇదేమిటన్నయ్యా నా మాటలు పరధ్యానంగా వింటున్నావా?”

“పరధ్యానమా?...యింతకూ నువ్వెవరి విషయం మాట్లాడుతున్నావ్?”

“నీ విషయమే అన్నయ్యా! ...నీకు రాబోయే మామగారిస్తామన్న కట్నాలూ, కానుకలున్నూ!” అన్నది పద్మ నవ్వుతూ.

“నా విషయమా?...అయితే నాన్న ఎందుకలా టెలిగ్రాం యిచ్చారు?”

“ఏమనిచ్చారు?”

“నీ వివాహం స్థిరపడిందని, వెంటనే రావలసిందని!”

“ఏమిటీ?” అన్నది పద్మ తెల్లబోతూ!

“అయితే నాన్నగారు పార్వతీపురం యిందుకేనా వెళ్లారు?”

“అవును! ...పిల్లను చూడ్డానికి!”

ఆ రాత్రి శేఖరానికి నిద్రపట్టలేదు. ఇంతవరకూ పద్మ వివాహ సమస్య పీడించుకు తిన్నది. ఇప్పుడు తన వివాహ సమస్య వచ్చి పడ్డది!...

తన వివాహం? ...అతని మనోవీథిలో పెద్ద ప్రశ్న లేచింది. ఆ ప్రశ్న మధ్య అరుణ రూపం స్పష్టంగా కనిపించింది!

అరుణ! ...రమణారావు చెల్లెలు!

...కడుపు చేత పట్టుకుని తన ఉద్యోగంకోసం కార్ఖానా ఉన్న ఆ ఊరు చేరుకున్నాడు. అక్కడ తనకు ‘నా’ అనేవాళ్లెవరూ లేరు. చివరకు ముఖ పరిచయం ఉన్న వాళ్లయినా లేకపోయారు...తిండీ తిప్పలూ లేక రెండు రోజులు ‘టీ’ నీళ్లమీద ఆధారపడ్డాడు. మూడోనాడు అదీ లేకపోయింది. దరీ గురీ లేకుండా తిరుగుతూ, తిరుగుతూ శోష వచ్చి రోడ్డుమీద పడిపోయాడు. తెలివొచ్చి చూసేసరికి పరిచర్యలు చేస్తూన్న రమణారావు, అతని చెల్లెలు అరుణా కనిపించారు!...

...వారం రోజులు కానిది తను కోలుకోలేక పోయాడు. ఆపదలో అడ్డుపడిన ఆ అన్నకూ, చెల్లెలికీ కృతజ్ఞత తెలియజేస్తూ బయలుదేర బోయాడు... కాని రమణారావు ఒప్పుకో లేదు. ఇలా అన్నాడు—

"మీరు పరాయిలా అనుకోవద్దు గాని...ఈ పట్నం మీ రిక్కడ ఉండడమే మంచిది. మీ ఉద్యోగం గురించి ప్రయత్నిస్తున్నాను. ఒక గ్రాడ్యుయేట్ క్లార్కు జాగా ఖాళీ వచ్చింది. బహుశా అది లభిస్తుం దనే నమ్మకం వుంది. ప్రస్తుతం టెంపరరీ అయినా క్రమేణా ఖాయపడిపోతుంది. ... ఇంతకూ మీరు సజాతీయులు! ...అభ్యంతరం వుండదని తలుస్తాను."

తన కంతకన్నా కావలసిం దేముంది? .. మరో మాటానికలా గుమస్తా గిరిలో ప్రవేశించాడు.

ప్రాణాలు పోనున్న స్థితిలో ఆదుకుని, కాపాడి, మిగిలిన జీవితాని కింత దారిచూపించిన రమణారావుకు తాను చాలా ఋణ పడిపోయినట్లు భావించాడు. ఆ ఋణ నుంచి ఎలా ముక్తి పొందుటమో అన్న ఆలోచనలో పడి పోయాడు!

రమణారావు ఉద్యోగం చేస్తూ పదేళ్ళయింది. కుటుంబంలో తనూ, భార్యా, ముగ్గురు పిల్లలూ, చెల్లెలు అరుణా వున్నారు. అతనికి పూర్వార్జితం తన బి.ఏ. డిగ్రీనే. ప్రస్తుతార్జితం ఆ గుమస్తా ఉద్యోగమే. నడిమి బడుగు జీవితానికే యిబ్బందు లున్నాయో అతనికీ అవే వున్నాయి.!.. అయినా గౌరవంతోనూ, పలుకుబడితోనూ ఆ వలె రాజ్యంలో జీవించుకొను న్నాడు. కాని— ఒయిగారు పద్దెనిమిదేళ్ళు వచ్చేసరికి అతనికి కరచరణా డాడలేదు.

అరుణకు చక్కదనం వుంది. చదువుంది. సుగుణా లున్నాయి. గృహస జీవితానికి పనికొచ్చే యోగ్యత లున్నాయి! ఇన్ని ఉన్నా ఆమెకు వివాహం కాలేదు. కారణం?...వేలకు వేలు కట్నా లివ్వుకోలేని రమణా రావు ఆర్థిక దుస్థితి!

ఈ దుస్థితిలో పడి కొట్టు మిట్టాడుకు పోతున్న రమణారావును తను గమనించాడు. అతనికి తీర్చాల్సిన ఋణం గురు కు తెచ్చుకున్నాడు. కృతనిశ్చయాని కొచ్చి ఒకనాడు ఏకాంతంగా రమణారావుతో మాటాడినాడు—

"అరుణ వివాహాని కేమాత్రం ఖర్చౌంటుంది?"

"ఏమాత్రమేమిటి? కనీసం కట్నానికే మూడువే లుండాలి! పైగా లాంఛనాలూ, యితర ఖర్చులు!" అన్నాడు రమణారావు విషాదంగా నవ్వుతూ!

"కట్నం మూడువేలకు తక్కువ ఉండదా?"

"ఉంటుంది! ... కాని ఏ రెండో పెళ్ళివానికో, చదువూ సంధ్యా లేని ఏ బడుద్దాయికో కటి పెట్టాల్సి వుంటుంది!"

"ను వ్వేమాత్రం కట్నం యివ్వుకోగలవ్?"

"ఏం? ...ఏదైనా సమ్మంధం కుదుర్చుకొచ్చావా?"

"అలానే అనుకో!"

"అంతా రెండు వేలలో సరిపెట్టుకో గలుగుతాను! —అంతకు మించితే—"

"చేత కాదన్న మాట!"

"ఆ!"

"ఈ రెండు వేలైనా ఎక్కో నుంచి తీస్తావ్?"

"డబ్బుతో వున్న పెట్టె నా దగ్గర లేదని నీకు తెలుసుగా?"

"అయితే మరి?"

"ఏదో కిందా మీదా పడి తెస్తాను"

"అంటే అప్పన్న మాట!"

"ఆ!"

"జీత పడ్డీలకా?"

"అక్కర్లేదు. అర్ధణా తక్కువగానే వుంటుంది."

"ఈ అప్పు ఎలా తీరుస్తావ్?"

"పైన దేవుడే వున్నాడు!"

"కొంప ముంచడానికా?"

"ముంచడానికో .. తేల్చడానికో!"

"సరె! ఒక మాట చెబుతావు ఎంటావా?"

"ఏమిటో?"

"నీ దృష్టిలో అరుణ కాబోయే భర్త ఎలాంటి వాడై వుండాలి?"

"నా కేవీ పెద్ద ఆశల్లేవు. ఏదో సామాన్య కుటుంబీకుడై అరుణ జీవితాన్ని ఆనంద మయం చేయగలిగిన వాడైతే సరి!"

"అరుణ ఉద్దేశ్యం ఎలా వుందో?"

"ఒట్టి! ఈ విషయంలో ఆమెకూ గొంతెమ్మ కోరికల్లేవు. ఈడుకు తగ్గవాడూ, బుద్ధి మంతుడూ, ఏదో చిన్న ఉద్యోగం వున్నవాడూ అయి వుంటే చాలని యిదివరకే తన అభిప్రాయం యిచ్చింది."

"అయితే నా గుర్తులో ఒక సంబంధం వుంది. నచ్చితే స్థిర పరుస్తాను."

"ఎక్కడిది?"

"ఈ ఊళ్ళోనిదే!"

"ఎవరు?"

"తరువాత చెబుతాను"

"అత నేం చేస్తున్నాడు?"

"గుమాస్తా"

"వయసు?"

"పాతికేళ్ళు!"

"కుటుంబం?"

"తను, తండ్రి, ఒక చెల్లెలు!"

"ఎంతవరకు చదువుకున్నాడు?"

"బి. ఏ."

"కట్నం ఏమాత్రం?"

"ఒక పైసా అక్కర్లేదు"

"ఇదేమిటి? ...వింతగా వుందే?"

"వింతెందుకు?"

"పాతోళ్ళని పెళ్ళులూ, కట్నాలోళ్ళని పెళ్ళి కొడుకులూ వున్నారా అని?"

"అదంతా నీ కనవసరం. నీకు నచ్చిందా లేదా?"

"నచ్చక యేం?...ఇంతకన్నా కావలసిం దేముంది? ...కాని ఆ ఆదర్శ యువకు డెవరో?"

"సమయం వస్తే చెబుతాను. ఇప్పుడు కాదు!"

"ఇప్పుడు చెబితే నష్టం వుందా?"

"లేదు కాని తరువాత చెబుతాను"

"ఊహూ! ...ఇప్పుడే చెప్పాలి!"

"చెప్పాక ఆ సమ్మంధం మీ కిష్టపడక పోతే?"


# రు. 20000లు బహుమతి ఇచ్చివేయ బడినది!

## రెక్సోనా సౌందర్య పోటీలో గెలుపొందినవారి పేర్లు

ప్రఖ్యాత రెక్సోనా సౌందర్య పోటీలో ఇద్దరు పోటీదారులు మాత్రమే అంతా సరైన సమాధానములను పంపియుండిరి.

వారు:—

1. కుమారి ఎ. గేబ్రియల్
8ఎ/63 డబ్లియు. ఇ. ఎ.,
కరోల్ బాగ్, న్యూ ఢిల్లీ

2. శ్రీ ఆంటొని తచిల్
అడ్వొకేట్,
ఉత్తర పరూర్, ట్రావెన్కూర్.

ఈ యిద్దరు అదృష్టవంతులగు గెలుపుదారులకు రు. 20,000లు బహుమతి చెరిసగం పంచబడినది. వారిలో ప్రతి ఒక్కరికి రు. 10,000ల చెక్కు ఒకటి బహిరంగముగా యివ్వబడును.




# రెక్సోనా

ఇది ఒక్కటే కేడిల్ తోగూడిన సబ్బు

RP. 188-X8 TL



నోరు తెఱచి....

—ఫోటో: శ్రీ బట్ల నాగామణి

"ఇష్టపడక పోవటమా?... అలాగైతే మాలాంటి దౌర్భాగ్యులీ లోకంలో ఉండరు!"

"అరుణ కిష్టపడుతుందో లేదో?"

"మా యిష్టమే ఆమె యిష్టం!"

"అయితే తీరా పేరు విన్నాక మీరు అసహ్యించు కుంటారేమో?"

"అసహ్యించుకోటమా?...ఎందుకూ?...ఇంతకూ మాకు తెలిసిన వారేనా ఏమిటి?"

"తెలిసినవాడే కాదు. పరిచయస్థుడూ, సన్నిహితులతో వున్నవాడూనున్ను!"

"తెలిసిన వాడూ, పరిచయస్థుడూ, సన్నిహితంలో వున్నవాడూన్నా?" అని రమణారావు కాస్త ఆలోచించి నవ్వి, ఆనందంతో శేఖరం చేతిని పట్టుకుని అన్నాడు–

"ఎంత ఉపోద్ఘాతం యిచ్చావ్ శేఖరం? ఇంత డొంక తిరుగుడు మాని "నేనే" అని ఎందుకు చెప్పరాదూ?

శేఖరం జవాబివ్వ లేదు. రమణారావు కాస్సే పూరుకుని యిలా అన్నాడు—

"అయితే శేఖరం ...పరిస్థితు లాలోచించే మాటా డావా?"

"అంటే?"

"మీ నాన్న గారి ఉద్దేశ్యం అక్కర్లేదా?"

"నామాన ప్రాణాలు కాపాడినవారిపట్ల యీపాటి సానుభూతి చూపటానికి మా నాన్న వ్యతిరేకిస్తాడా? ...వారి కలాంటి స్వల్పబుద్ధిలేదు! అది నాకు తెలుసు కాబట్టే యిలా మాటాడ గలిగాను. ఇంతకూ మీరు మరోలా అనుకోకుండా వుంటే చాలు!"

"ఇందులో మరోలా అనుకోటాని కేముంది శేఖరం?...మా కింత కన్నా కావలసిం దేముంది!"

"సరే గాని యీ విషయం కొన్నాళ్ళ వరకూ అరుణకు తెలియ నివ్వకుండా ఉండండి! ...నేను కోరేది అదే!"

గతించిన విషయాల్లో సతమతమవుతూ, శేఖరం వెళ్ళిపోయాడు.

## 3

ఉదయాన్నే వెంకట్రామయ్యగారు పార్వతీపురం నుంచి వచ్చారు. కుశల ప్రశ్నలయ్యాక శేఖరం తండ్రికి సమస్త విషయాలూ విస్తరించి చెప్పాడు.

వెంకట్రామయ్య అంతా విన్నాడు. అతని నెత్తిని పెద్ద పిడుగు పడ్డట్లయింది!

స్వభావ సిద్ధంగా వెంకట్రామయ్య మంచివాడు. సవభిప్రాయాలూ, విశాల హృదయం వున్నవాడు. ఆదర్శవాది. కాని పద్మ వివాహ సమస్య పెద్ద తుఫానులా అతణ్ణి కలవరపెట్టింది. ఏ విధంగా చూచినా దాన్నుంచి తప్పించుకుని సురక్షితంగా బయటపడే మార్గం అతనికి కనిపించ లేదు. చివరకు హృదయాన్ని చంపుకుని వక్ర మార్గం పట్టాల్సి వచ్చింది. శేఖరానికి వచ్చిన కట్నంతోనూ, లాంఛనాలతోనూ పద్మ వివాహం సలక్షణంగా జరిపివేయ దలంచాడు. దాన్ని తప్పించి అతనికి మరో వెరపు కనిపించింది కాదు.

కాని శేఖరం కృత నిశ్చయం అతని ఎదుట మహా పర్వతంలా అడ్డు వచ్చింది! దాంతో అతను కర్తవ్య విమూఢత్వంతో నిల్చుండి పోయాడు!

తండ్రి హృదయాందోళన శేఖరం గ్రహించాడు. ఆలోచించి యిలా అన్నాడు—

"నాన్నా! రమణారావుకు వాగ్దానం యివ్వటంవల్ల యింత సతమత మవాల్సొస్తుంది. లేకపోతే మీ మాట నే నేనాడూ కాదనలేదు. అయినా చెల్లి వివాహంలో నేను తగినంత ప్రయత్నం చేసి అన్నివిధాలా మంచి సమ్బంధం కుదుర్చుతాను. అంతవరకూ నా వివాహం ఆపేస్తాను. మీ రెంతమాత్రం విచారించకండి!"

వెంకట్రామయ్యకు శేఖరం తత్వం తెలుసు. అందువల్ల "సరే నాయనా! పద్మ విషయంలో నాకన్నా నీకే ఎక్కువ బాధ్యత వుందన్న సంగతి నాకు తెలుసు! నీ కేది వుచితంగా వుంటే అదే చేయ్!" అన్నాడు.

తండ్రిని తాత్కాలికంగా వూరడించటానికి శేఖరం అలా అన్నాడేగాని తరువాత అతని కర్తవ్య పథం కనుపించలేదు. ఒకచో ఆలోచనలో పడిపోయాడు—

...పద్మ వివాహం ఎలా జరిపించటం? ...కట్నం లేకుండా ఎవరొస్తారు? ...తనలాంటి ఆదర్శవాదులు ఈ లోకంలో ఎంతమంది వున్నారు? ...కట్నం యివ్వా

మొంకెం అంత కష్టం ఎక్కణ్ణుంచి తేవటం? ...అన్ని విధాలా అనుకూలంగా వుస్తు ఎరువుకోసం కనీసం మూడు నాలుగు వేలైనా ఖర్చు పెట్టాలి! ...అంత లోక్కం ఎక్కణ్ణుంచి సంపాయించటం? ...ఎక్కణ్ణుంచైనా అప్పు తెస్తే? ఎక్కణ్ణుంచి తేవటం? ...ఎవరిస్తారు? ...దాయాదులు ...అంటే పెత్తండ్రి పినతండ్రులు బాగా కలిగిన వాళ్ళే! ...పండ గరిసెల ధాన్యం అంబారా లౌస్తున్నాయి! ...బంగారాల మీదా, భూముల మీదా వేలకు వేల వడ్డీ వ్యాపారాలు చేస్తున్నారు! ... అయినా వాళ్ళెందుకిస్తారు? ... పది సంవత్సరాలనుంచి రక్త సమ్మంధం విడదీసుకున్నారు! ...అయినా చెడి స్నేహితుల్ని చేరనున్నారు కాని చెడివాళ్ళని చేర నవ్వుతున్నారు! ...ఇక బంధువులు! ...స్వయానా మేనత్త కొడుకే వున్నాడు! ...ఆఫీసరు ఉద్యోగం చేస్తున్నాడు! ...లక్ష రూపాయల ఆస్తి వుంది.! ...అసుగాని అతని దగ్గరకు తల దూర్చుకుని వెళ్తే ఏ రెండు మూడు వేలైనా... అప్పు ప్రకారంగా యివ్వడా? ...ఏమో? యిస్తే యివ్వకూడదా?...

మర్నాడే శేఖరం, మేనత్త కొడుకు దగ్గరకు వెళ్ళాడు. సమయం చూసుకుని ఏకాంతంగా తనొచ్చిన పని వివరించాడు. అతను అంతా విని "చూద్దాంలే!" అన్నాడు.

ఆ చిన్న మాటే శేఖరానికి కొండంత ఆసరా అయ్యింది. కాని ఆ రాత్రి ఆ భార్యా భర్తల సంభాషణ ప్రక్క గదినుంచి విన్నాక "ఇలాంటి యింటి కెందు కొచ్చేనురా!" అని విచారించాడు.

"శేఖరం వెళ్ళికి వివాహమట అన్నాడు" మేనత్త కొడుకు.

"పెళ్ళి పిలుపు కొచ్చాడా?" అన్నది అతని భార్య.

"కాదు! అప్పుకోసం వచ్చాడు!"

"అప్పుకోసమా? ...ఏమాత్రం?"

"రెండు మూడు వేలుంటే సరిపెట్టు కుంటాడట!"

"రెండు మూడు వేలే? ...మన దగ్గర రూపాయల గని వున్నదని అనుకుంటున్నాడా?"

"ఏదో అడగడానికొచ్చాడు. అంతమాత్రాన మన కేం పోయింది.?"

"మీ రేమన్నారు?"

"చూద్దాంలే అన్నాను"

"అన్నారా? ...నాకు తెలుసు! మీ వ్యవహారమే యింత! అయినా డబ్బు దగ్గర మీ కింత మొహమాటం దేనికి? వాళ్ళన్నారు గదా పోయి వాళ్ళ నడుక్కోరాదూ? మీ రేనా కనిపించారు? ...ఇలాంటి వాళ్ళంతా వచ్చి పీకల మీద కూచుంటారనే అందర్నీ దూరంగా వుంచాను! ...అయినా యీ పెద్దమనిషికి బుద్ధి, జ్ఞానం లేనట్టుంది! ...కానుకు గతి లేదు! వేలకు వేలు అప్పు అడగటాని కొచ్చాడు!...ఆ యిచ్చి ఎలా తీరుస్తా ననుకుంటున్నాడో? ... నువ్వు ముందా గుమాస్తా ఉద్యోగం చేస్తూ తగుదు నమ్మా అని తలకు మించిన వ్యవహారం చేయటానికి వచ్చాడు! ...అందుకే కావాలి నంగిరి నంగిరిగా వెంట తిరుగుతూ మీ చేతిలో వేశాడు!...అయినా యిలాంటి వాళ్ళను బంగళా పొలిమేర లోనికే రానివ్వ కూడదు! ...వెధవ సంస్కృతి వాలా వీళ్ళూను చుట్టు బండలు కాను!"

"కోపిడుస్తా! ఏదో అడగటాని కొచ్చాడు! ...ఇస్తేమైతే యిస్తాం! లేకపోతే లేదంటాం! ఈ మాటి దాని కింత రాద్ధాంతం ఎందుకు? ...ప్రక్క గదిలోనే ఉన్నాడు. వినగలడు!"

"వింటే విననివ్వండి!...ఉన్న మాటే అన్నాను! ...నా కేం భయం? ...తలదీసి మొలేస్తాడా ఏమిటి? అయినా మీ కింత మొహమాటం? దేనికంట...అందులోనూ డబ్బు దగ్గర? అడిగినప్పుడే చెప్పాల్సింది "లేదూ" అని! ఏదో చూద్దాంలే అన్నారు!...ఏమిటి చూస్తారు వాడి మొహం మీరూను, మీ మొహం వాడూను!"

"హోస్ ఫూరుకుందూ! ఎందుకొచ్చిన రభస?"

"మీకు రభసగానే వుంది. నాకు మాత్రం ఒళ్ళు మండుకు పోతున్నది! ...ఏమవనీ ...తెల్లవారగానే చెప్పేయండి! నా దగ్గర డబ్బు లేదురా అబ్బీ— వచ్చిన త్రోవనే దయచెయ్యి అని!"

"సరేలే! అలానే చెబుతాను! ...ఇక వూరుకో!"


మర్నాటి ఉదయం, ముఖమైనా కడుక్కోకుండా శేఖరం, మేనత్త కొడుకుతో "వెళ్తాను" అని చెప్పి, జవాబు కైనా చూడకుండా ఆ బంగళానుంచి బయట పడ్డాడు.

ఎడతెగని ఆలోచనలో, మిగిలిన శలవు రోజులు గడిపి వేసి, శేఖరం, తను ఉద్యోగం చేస్తున్న వూరు చేరుకున్నాడు.

## 4

ఆరు మాసాల కాలం అలా దాటుకు పోయింది. అంతులేని ఆలోచనల్లోపడి శేఖరం సగానికి సగమై పోయాడు. ఏమీ తెలియని రమణారావు అదుర్దాగా అతని కేదో జబ్బు ప్రవేశించిం దనుకుని డాక్టర్లకు చూపించారు. ఒక డాక్టరైనా అతని జబ్బు 'ఫలానా' అని నిర్ణయించ లేక పోయారు!

(మిగతా 63 వ పేజీలో)



నోరు కఱచి......

—ఫోటో: శ్రీ ఉదయభాస్కర్

## సవరణ

ఆంధ్రప్రభ సచిత్ర వార పత్రికలో (6.7.55) ప్రచురించిన 'వలపుల ఫలితం' అనే కథ తమిళంలో శ్రీ గా. కీ. రంగరాజన్ వ్రాసినదని తెలిసినది. శ్రీ వాకాటి పాండురంగరావు మాకు తమ స్వరచనగా పంపడంవల్ల ఈ పొరబాటు జరిగినది. పై తమిళ కథ కుముదం (1.12.54) అనే తమిళ పత్రికలో పడినది కూడా.

మేమింతకు ముందుకూడా ఇలా ఎవరివో అనువదించి తమవిగా పంపే పద్ధతి దారుణమని రచయితలను హెచ్చరించి ఉన్నాము.

ఈ హెచ్చరికను పాటించ వలసిందని మరొక మారు హెచ్చరిస్తున్నాము.

—సంపాదకుడు

# ★ పరిష్కారం ★

(9 వ పేజీ తరువాయి)

ఈ ఆరు మాసాల్లో వెంకట్రామయ్యకూ, శేఖరానికీ చాలా ఉత్తర ప్రత్యుత్తరాలు నడిచాయి! ఏ ఒక్కటి ఆశాజనకంగా లేదు!

వెంకట్రామయ్యది ఒకే మాట—"పద్మ వివాహం కోసం నీవు బెడదల్లో పడకు! ఏదో ఒకటి స్థిర పరచి ఆ శుభకార్యం జరిపించి వేస్తాను—" అని.

శేఖరానిది ఒకటే జవాబు—"తొందర పడితే లాభం లేదు! ...కొన్నాళ్ళింకా ఓర్చితే మంచిది!—" అని.—

మరో మూడు మాసాలు నిశ్శబ్దంగా గడచి పోయాయి!

ఈ వ్యవధిలో శేఖరం స్థితి గతులు రమణారావు పూర్తిగా అవగాహన చేసుకున్నాడు. అతి దుసుభవిస్తున్న అశాంతికి తనూ, అరుణా ముఖ్యులని నిశ్చయించు కున్నాడు!

ఒకనాడు మరీ వుండబట్ట లేక ప్రసంగించాడ — "శేఖరం! ఇంత సన్నిహితంలో వుండీ కూడా నువ్విలా ప్రవర్తిస్తా వనుకో లేదు!"

సబబు సందర్భం లేకుండా ఉన్నపళంగా రమణారావు అన్న మాటకు శేఖరం నిశ్చేష్టుడై పోయాడు! నోట మాటరాక వెలవెల చూపుల్తో గుడ్లప్ప చెప్పి వేశాడు!

"నేనన్నది వినిపించ లేదా?" అన్నాడు రమణారావు కాస్త రెట్టింపు స్వరంతో!

"వినిపించింది — కాని బోధ పళ్ళేదు!" నీరసంగా శేఖరం జవా బిచ్చాడు.

"బోధ పళ్ళేదూ? ...మా చెల్లెలి వివాహం గురించి రవ్వంతైనా తెలియ నిచ్చావ్ కావే?"

"ఓస్తిదా? ...మరేమిటో అనుకున్నాను! —మా చెల్లెలి కింకా వివాహమే కాలేదు. ఏమిటి తెలియ నిచ్చేది?"

"అదే! ఎందుకు కాలేదని?"

"రోజు రావద్దూ?"

"రోజు కాదు రావటం ...కట్నానికి డబ్బు రావాలి అను!"

"ఏదైనా ఒకటేగా?"

"చూడు శేఖరం! నేను నీ మంచి కోరే వాణ్ణని నీకు తెలుసనుకుంటాను!"

"ఆ విషయం నా అంతరాత్మలో వుంది! ... ...నేను వేరే చెప్పాలా?"

"అలానైతే నా మాట వింటావా?"

"ఏమిటది?"

"వింటానని ముందుగా మాటివ్వు!"

"మాట యిచ్చి తప్పితే?"

"అలా తప్పవన్న విశ్వాసం వుండబట్టే అడగడం!"

"సరే! ...ఏమిటో చెప్పు!"

"పద్మ వివాహాని కయ్యే ఖర్చు వెచ్చాలు నేను భరిస్తాను"

"ఏ విధంగా?"

"ఏదో విధంగా!... నా మాట కాదు రావద్దు!"

"అయితే నా వాగ్దానం భంగం చేసుకోమనేనా నీ ఉద్దేశ్యం?"

"నీ వాగ్దానం ఎలా భంగమవుతుంది?"

"ఎందుక్కాదు?...కట్నంలేకుండాఅరుణనువివాహ మాడతానని వాగ్దానం యిచ్చాను! ...ఇప్పుడు నువ్వు పద్మ వివాహాని కయ్యే ఖర్చులు భరిస్తా నంటున్నావ్! ...అంటే — ఇటు నాకు కట్నం కింద యివ్వాల్సిన డబ్బు అటు — పద్మ వివాహానికి ఉపయోగిస్తా వన్న మాట! ...ఏం? ...ఇదేనా నీ అభిప్రాయం?"

ఒక నిమిషం మాట్లాడలేక పోయాడు...తరువాత అన్నాడు. "నువ్వు విపరీతార్థాలు తీస్తున్నావ్ శేఖరం! ...చూడు! యిన్నాళ్ళయి మనం ఒక కుటుంబంలోని వారిలా మసలు కొస్తున్నాం! మనలో మనకు ఎలాంటి అరమరికలు అభ్యంతరాలూ లేవు! ...అరుణ నాకెలాంటిదో పద్మ నీ కలాంటిది. అరుణ విషయంలో నేనెలా సతమత మయ్యానో పద్మ విషయంలో నీవలా సతమత మవుతున్నావ్! ...కాగా వృద్ధాప్యంలో మీ నాన్నగారు చెప్పతరంగాని మనో వ్యథ అనుభ విస్తున్నారు! ...పాపం!...ఆయన నీ మీద ఎంతో ఆశ పెట్టుకున్నారు. నీ మూలంగా పద్మ వివాహం సలక్షణంగా జరిపేద్దా మనుకున్నారు. అంతే గాని నీకు వచ్చిన డబ్బుతో అతను కులుక దలచలేదు. ఆ కట్నం, ఆ లాంఛనాలూ, పద్మకోసం వచ్చిన వరుని అలా చెల్లించివేసి, తన బాధ్యత తీర్చుకుందామని ఆశించారు ...కాని నువ్వు అతని ఆశల్ని అణగద్రొక్కేశావ్! దాంతో అతనికి కర్తవ్య మార్గం కనిపించ లేదు. గుడ్డివాడిలా దేవులాడు తున్నాడు! పాపం! ...ఇటు నీ ఆదర్శాలకు ఆనందిస్తాడా? ...అటు ఆ అమ్మాయి భవిష్యత్తు కోసం విచారిస్తాడా? ...అందుకని నా మాట విను! ...మొండికెత్త కుండా, నీ ఆదర్శాలను అతిగా పోనివ్వకుండా నేనన్న విషయం బాగా ఆలోచించి జవాబివ్వు!"

శేఖరం అంతా విని నిట్టూర్చాడు. కాసే పూరుకుని, శుష్కంగా నవ్వి, యిలా అన్నాడు.—

"అయితే అరుణ వివాహం నాతోనే జరగాలన్న మాట ఏమిటి? పద్మ వివాహంకోసం, నువ్వుఖర్చుపెట్ట దలచిన డబ్బును వర కట్నం క్రింద వినియోగిస్తే, నా కంటే మంచి వాడూ, స్థితి పరుడూ, పెద్ద జీతగాడూ, దొరుకు తాడు! ...లేదూ! నామాటే సిరిపోరి అంటే నేను చెప్పినట్లు వినండి! ...లేదా—"

రమణారావు తికమకలో పడిపోయాడు. లాగుతున్న కొద్దీ వుచ్చులు గట్టిగా బిగుసుకు పోతూండడం గమనించి, అప్పటి కూరుకుండి పోయాడు!

## 5

అరుణకు యీ విషయాలన్నీ తెలిసి పోయాయి. రమణా రావుకూ, శేఖరానికీ జరిగిన సంభాషణ అంతా ఆమె పరోక్షంగా వింది! ఈ పెను తుఫానుకు తనే మూల కారణం అని తేల్చుకుంది!

మర్నా డామె శేఖరంతో ఏకాంతంగా కలిసి మాటాడింది—

"మీకూ అన్నయ్యకూ జరిగినమాటలు విన్నాను!"

శేఖరం నివ్వెర బోయాడు. ఆమె మాటకు అతని దగ్గర జవాబు లేకపోయింది!

"మీ కర్తవ్యాన్ని మీరు నిభాయించుకొస్తుండటం మంచిదే! ...కాని దానికీ ఒక హద్దు వుంటుందని మాత్రం మరచిపోకండి!"

"కర్తవ్యానికి హద్దేమిటి?" మెల్లగా అడిగాడు శేఖరం!

"కర్తవ్యానికే గాదు దేనికైనా ఒక హద్దు వుంటుందిగా?"

"ఉంటుందీ అనుకో! ఇప్పుడు నేనేమిటి హద్దు మీరాను?"

"హద్దు మీరక ఏం చేశారు? ... ఏదో ఆదర్శమంటూ పట్టుక్కూచున్నారు. దానివల్ల కలిగే నష్టాలు గమనించకుండా వుంటున్నారు."

"నష్టాలా?"

---

## హో మా

ప్లాట్ ఫారమ్ మీద రైలు ఆగింది. ఒక ప్రయాణీకుడు క్రిందికి దిగి గార్డుతో యిలా అన్నాడు:

"ఏమండీ నేను కాఫీ త్రాగి వచ్చేవరకూ రైలు ఆగుతుందా?"

"ఓ! మహా చక్కగా ఆగుతుంది" అన్నాడు గార్డు.

"రైలు కదలిపోదని నాకు నమ్మక మేమిటి?"

"నేనుకూడా కాఫీ తాగాలి" అన్నాడు గార్డు.

## ఇదో బాధ!

ఒక పొట్టివాడు పొడవుగా బలిష్ఠంగావున్న అమ్మాయిని పెళ్ళి చేసుకున్నాడు. పెళ్ళి అయిన వారం రోజులకు అతని స్నేహితుడొకడు కలుసుకొని కొంచెం విచారంగా కనపడటం చూచి యిలా అన్నాడు:

"ఏమిటి విశేషాలు! మీ ఆవిడ అణకువగా వుంటుందా?"

"ఆమె కేవలం దయాస్వరూపిణియే అనాలి" అన్నాడు పొట్టి మొగుడు.

"ఏం! ఇంటి పనులన్నీ సక్రమంగా చేస్తుందా? వంట బాగా చేయగలదా?" అన్నాడు స్నేహితుడు.

"ప్రపంచంలో అంత బాగా ఎవరూ చెయ్యలేరు!"

"ఇంతకూ ఎందుకలా దిగాలు పడివుంటున్నావు మరి?" అని అడిగాడు స్నేహితుడు.

"ఆ! నాకేలోటూ లేదు. హాయిగా నే వుంటున్నా. ఎటొచ్చీ పైవాళ్ళు మాత్రం నన్నామె నౌకరు అంటున్నారు" అన్నాడతడు.

"అవును!...నష్టం లేదు!...ముందుగా యీ విషయం చెప్పండి...మీ చెల్లెలి వివాహం ఏవిధంగా చేయాలని ఆలోచించారు?"

"ఏదో ఒక విధంగా! ...అదంతా నీ కనవసరం!"

"అనవసరమా? ... అవును! ...కట్నం కానుకలు లేకుండా నా వివాహం చేసుకోటానికి మంచి అవకాశం కల్పించుకున్నాను! ... కాని నా లాటి యింకో అమ్మాయికి మాత్రం నాలాగే కట్నం కానుకలివ్వకుండా వివాహం జరిగే అవకాశం కల్పించకుండా ఉంటున్నాను! ...ఆమెను జీవిత పర్యంతం అలా కన్యగా ఉంచి వేయడమో లేక యే అభాగ్యుడికో యిచ్చి ఆ జీవితాన్ని నాశనం చేయడమో ...ఏదో ఒక విధంగా ఆమెను బలియిచ్చే మార్గాలు సమకూరుస్తున్నాను! అందువల్ల యీ విషయం నా కనవసరమే..."

అరుణ ఆ పైగా మాటాడలేక పోయింది. ముంచుకొస్తున్న దుఃఖంతోనూ, కన్నీటి తోనూ వెళ్ళి పోయింది!

శేఖరం యిదమిత్థమని నిశ్చయించుకోలేక పోయి కళవళ పడిపోతున్నాడు! ...వాస్తవానికి మూడు నాలుగువేల రూపాయలు లేనిది పద్మ వివాహం జరుగదు. తనకున్న ఆస్తి పాస్తులు అమ్మి వేస్తే వెయ్యి రూపాయలు చేరుతుందేమో? మిగిలింది ఎక్కణ్ణుంచి తేవటం?...ఎవరిస్తారు? అప్పకోసం ప్రయత్నించినా ఆ యిచ్చేవాళ్ళు ఏ ఆసరా చూసుకుని యిస్తారు? ...కాగా అది తీర్చే మార్గం ఏది? ...ఒకప్పుడు హృదయాన్ని చంపుకుని రమణారావు బోధించిన ప్రకారం ఒప్పుకున్నా అతనైనా ఎక్కణ్ణుంచి తెస్తాడు? ...అతని కున్న ఆస్తి అంతా ఆ ఉద్యోగమే! ...ఆ సంగతి తనకు కొత్త కాదు! ...ఏ మార్వాడీ దగ్గరో ఏ కాబూలీవాడిదగ్గరో తెస్తాడనుకుంటే వచ్చకబారువడ్డీ నెలకు రూపాయకు అణా! ...అయితే మూడు వేలకు నూటఏభై చిల్లర! ... నెలనెలా అతని కందే జీతం నూరు! ...మిగిలిన ఆ ఏభై చిల్లర మాట? ...పోగా దిన భత్యం? ...వడ్డీ తీర్చటానికే తాహతు లేనపుడు అసలుసంగతి యేంకాను?...ఇంతకూ ఒకటే మార్గం కనిపిస్తున్నది. అంతకు మించిన గత్యంతరం లేదు! ...మరో రెండేళ్ళు పెళ్ళి చేయకుండా వుంచటమో లేక యే అప్రాచ్యుడికో — ఏ ముసలాడికో యిచ్చి ముడి పెట్టడమో! ...అయినా మరో రెండు మూడేళ్ళు అట్టే పెట్టినా అప్పుడు కూడా యీ వేలకు వేలు డబ్బు ఎక్కణ్ణుంచి వస్తుంది?—అయితే రెండో మార్గమే! ఎవడికో ఒకడికిచ్చి ముడి పెట్టివేయడమే! ...ఛీఛీ! ...ఇంతా చేసి, చివరి కామెను బలిపీఠం ఎక్కించడమేనా?..............

ఆ మరుసటి రోజు కూడా శేఖరానికీ, రమణా రావుకూ తర్జన భర్జన జరిగింది. అందులో అరుణ కూడా కలిసింది. ఆ అన్నా చెల్లెలూ, ఎన్ని విధాల చెప్పినా శేఖరం మనసు మార లేదు. అతని ధోరణి వాళ్ళ కర్థం కాలేదు! బహుశా శేఖరానికి చెప్పింది కూడా తను చెప్పింది తనకే అర్థం కాలేదేమో?

మరో వారం రోజులు మందంగా గడిచిపోయాయి. శేఖరం ఒక పిచ్చివాడిలా తయారయ్యాడు. వేళకు భోజనం చేయడు. నిద్ర పోడు. ఒకటే ఆలోచన! ...అంతులేని ఆలోచన!

రమణారావు అతని పరిస్థితి చూచి భయపడి పోయాడు! వెంకటామయ్యను, పద్మను పిలిపించి నట్లయితే బావుంటుందని ఆలోచించి వాళ్ళకు టెలిగ్రాం యిచ్చాడు. కాని మూడోనాటికల్లా వెళ్ళిన టెలిగ్రాం అలాగే తిరిగి వచ్చేసింది, చిరునామా దారుడు లేడనీ, అతని ఉనికి తెలీదనీ!

ఆదే మధ్యాహ్నం శేఖరానికి పోస్టుమెన్ ఒక ఉత్తరం యిచ్చాడు. శేఖరం దాన్ని తీసుకున్నాడు. పై విలాసం పద్మ దస్తూరితో వుంది! ఆతృతతో దాన్ని విప్పి చదివాడు! సగంలోనే ఆ వుత్తరం అతని చేతులలోనుంచి జారి దిగువ పడిపోయింది! నోట మాటలేకుండా కొయ్యబారిపోయాడు!

ఏదోపనిమీద అతనిగదిలోకి వెళ్ళిన అరుణ దిగువ పడి వున్న ఉత్తరాన్నీ, దిగాలు పడివున్న శేఖరాన్నీ చూచి ఆ ఉత్తరాన్ని తీసి యిలా చదువుకుంది—

"అన్నయ్యా!

క్షమించు! నిన్ను పిలవకుండా నాన్నగారు నా వివాహం జరిపించేశారు! బహుశా నాకిది న్యాయంగా తోచిందేమో?.........

మావారికి అరవయ్యో సంవత్సరం వయసు. పది మందుగురు పిల్లలున్నారు. అతిమోహంతో బాధపడుతూన్న అతణ్ణీ, అడుసొళ్ళ లేకుండా తిరుగుతూన్న ఆ పిల్లల్నీ సముదాయించటం నా పని! ...ఆ! ...ఆస్తి పాస్తులు బాగా వున్నాయి! ...జీవితం ఉత్కృష్టంగా జరిగిపోవచ్చు!.........

నా కోసం విచారించకు! ...నీ ప్రయత్నాలు నీవు యెదుట పనికొచ్చాయి కావు! ...యేం చేస్తాం? ...అయినా నా కిప్పుడొచ్చిన లోటు ఏమీ లేదు!... ...తిండికీ గుడ్డకూ పుష్కలంగా వుంది! ...కాలం గడవటానికి పిల్లలున్నారు!...........

నాన్న గారి విషయమై తెలియదు! ...ఎక్కడున్నారో? రెండు జాబులు వ్రాశాను! ...అవి మళ్ళీ నాదగ్గరకే వచ్చేశాయి! ...ఏమిటో వారి గురించి బెంగగా వుంది. నీకు గాని తెలిస్తే వ్రాయి!

నీ వివాహం ఎప్పుడు? ...తెలియజేస్తావు కదూ?...

నీ చెల్లి — పద్మ —

అరుణ అక్కడ నిలుచుండలేక పోయింది. ఆ ఉత్తరాన్ని మేజా మీద గిరాటు వేసి ఒక్క పరుగులో యింట్లోకి వెళ్ళిపోయింది!

* * *

సాయంత్రానికల్లా రమణారావు ఆఫీసునుంచి యింటికి చేరుకున్నాడు. సరాసరి శేఖరం గదిలోకి వెళ్ళాడు! పద్మ రాసిన ఉత్తరం మేజా మీద వుంది! దాన్ని తీసి క్షణంలో చదివేశాడు! అరుణకోసం యింట్లోకి వెళ్ళాడు!

మంచం మీద అరుణ అపస్మారకంగా పడివుంది! పక్కలు మీద ఖాళీగా వున్న విషం సీసా, దాని దిగువ ఒక కాగితం వున్నాయి!

ఆ కాగితంలో, కన్నీటి మరకల మధ్య యీ వాక్యాలున్నాయి—

"అన్నయ్యా!

పద్మ జీవితం అలా నాశనమైంది! ...శేఖరం పిచ్చెత్తిపోయి నానాహంగామా చేస్తూంటే పోలీసులు వచ్చి, కట్టి, తీసుకు పోయారు!.........

నా కింత కన్నా గత్యంతరం లేకపోయింది. క్షమించు!...........

వేలకు వేలు కట్నాలు యివ్వలేని వివాహాల సమస్యలు ఇలాగే పరిష్కారం అవుతవి!.........

అరుణ——"

Edited, Printed and Published by NARLA VENKATESWAR RAO at the "Indian Express" Press, Old Madras Club Compound "Clubhouse," Mount Road, Madras